

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 09-05-2025 | సంపుటి - 24 | సంచిక - 07 | రూ : 4 | పేజీలు: 8


## అందాల పోటీకి
# ముస్తాబైన భాగ్యనగరి

- 109 దేశాల పోటీదారుల రాక.. సంప్రదాయ స్వాగతం
- రేపటి నుంచి గచ్చిబౌలిలో మిస్ వరల్డ్ పోటీలు
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పేరిణి కళాకారిణులతో తొలి నృత్య ప్రదర్శన



**మే 08, హైదరాబాద్:** తెలంగాణలో తొలిసారి జరగనున్న 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలు అటు దేశానికి, ఇటు మన రాష్ట్రానికి విశ్వవేదికపై విశిష్ట గుర్తింపును తీసుకురానున్నాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ జరూర్ ఆనా' (తెలంగాణకు తప్పకుండా రండి) అనే నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తోంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు అధికారికంగా ప్రారంభమయ్యే వేడుకలు రాత్రి 8 గంటల వరకు కొనసాగుతాయి. వేడుకల్లో మన సంస్కృతి, తరువాయి 2లో

## పాక్ దాడులకు
# దీటుగా జవాబిద్దాం...



- అఖిలపక్ష భేటీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ వెల్లడి
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన పార్టీల నేతలు

మే 08, దిల్లీ: ఉద్రిక్తతల్ని పెంచాలని భారత్ అనుకోవడం లేదని, పాక్ దాడిచేస్తే మాత్రం దీటుగానే జవాబిస్తామని రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లలో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై సైన్యం చేసిన దాడుల్లో తరువాయి 2లో

## నైపుణ్య శిక్షణ..
# ఉద్యోగావకాశాలు

- జేఎన్‌టీయూహెచ్‌తో టీసీఎస్ అయాన్ ఒప్పందం
- తొలిదశలో 100 మంది విద్యార్థులకు 20 వారాల శిక్షణ
- శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం






## పాక్ దుస్సాహసం..
# తిప్పికొట్టిన భారత్

- యుద్ధ విమానాలతో దాడికి పాక్ విఫలయత్నం
- జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌లపైకి ప్రయోగం
- విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యం..
- ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిన శత్రు దేశం
- 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం
- మనకు ఎటువంటి నష్టమూ జరగలేదు: రక్షణశాఖ
- ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల్లో బ్లాక్‌అవుట్
- ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని ప్రజలకు హెచ్చరిక

2లో

## మా జవాన్లు తలుచుకుంటే
# పాక్ ఉండదు

- భారత్ వైపు కన్నెత్తిచూస్తే నూకలు చెల్లినట్లే
- 'ఆపరేషన్ సిందూర్' వెనుక 140 కోట్ల మంది భారతీయులున్నారు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన సంఘీభావ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి




## ఆమె విజయ పరంపరతోనే
# ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్

- కర్నల్ సోఫియా ఖురేషీ ప్రతిభను ఐదేళ్ల క్రితమే ప్రశంసించిన సుప్రీంకోర్టు
- 2020 తీర్పులో ప్రత్యేక ప్రస్తావన

**మే 08, దిల్లీ:** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముష్కరుల స్థావరాలపై భారత్ విరుచుకుపడిన తీరును మీడియా సమావేశంలో వివరించిన ఇద్దరు మహిళా సైనికాధికారులు యావత్ ప్రపంచ దృష్టినీ ఆకర్షించారు. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ (ఐఏఎఫ్) ఎవరు, వారి నేపథ్యమేమిటో తెలుసుకునేందుకు అందరూ ఆసక్తి చూపారు. అయితే, ఐదేళ్ల క్రితమే సుప్రీంకోర్టు...కర్నల్ సోఫియా ఖురేషీ ప్రతిభను గుర్తించింది. సైన్యానికి ఆమె అందించిన విశిష్ట సేవలను ప్రత్యేకంగా ప్రశంసించింది. ఆర్మీలో తమకూ శాశ్వత కమిషన్ (పీసీ)

తరువాయి 2లో





## 14వ పోప్‌గా
# రాబర్ట్ ప్రివోస్ట్

- అమెరికాకు తొలి అవకాశం

మే 8, రోమ్: ప్రపంచ వ్యాప్తంగా 140 కోట్లమంది కేథలిక్కులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఘడియ రానే వచ్చింది. వారికి ఆరాధ్యుడైన పోప్ ఎన్నిక ఎట్టకేలకు పూర్తయింది. అమెరికాకు చెందిన 69 ఏళ్ల రాబర్ట్ ప్రివోస్ట్‌ను తదుపరి పోప్‌గా ఎన్నుకున్నట్టు వాటికన్ వర్గాలు ప్రకటించాయి. పోప్‌గా ఓ అమెరికన్ ఎన్నికకావడం ఇదే ప్రథమం. రాబర్ట్ ప్రివోస్ట్‌ను ఇకపై 14వ పోప్ లియోగా వ్యవహరిస్తారు. సంప్రదాయం ప్రకారం పోప్ లియో సెయింట్ పీటర్స్ కూడలిలోని బాల్కనీ నుంచి తన రాక కోసం ఎదురుచూస్తున్న వేలమంది

తరువాయి 2లో

# ఏకైక రాజధాని అమరావతే



- ఈ మేరకు రాష్ట్ర విభజన చట్టానికి సవరణ చేయాలి
- కేంద్రాన్ని కోరుతూ మంత్రిమండలి తీర్మానం
- క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

మే 08, అమరావతి: 'రాష్ట్ర విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అన్న పదాన్ని చేర్చాలి. ఈ మేరకు 2014లో చేసిన చట్టానికి సవరణ చేయాలి' అని రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించింది. రాజధాని అమరావతికి 33 వేల ఎకరాలను రైతులు భూసమీకరణలో ఇచ్చారు. ఆ తర్వాత రాజధాని విషయంలో ఎన్నో పరిణామాలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి, అమరావతి పునర్నిర్మాణం చేపట్టింది. ఈ నేపథ్యంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ముఖ్యమంత్రితో సమావేశమైనప్పుడు.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులూ రాకుండా ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ విభజన చట్టానికి సవరణ చేయించాలని కోరారు. దీంతో ఈ అంశంపై చట్టసవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతూ గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశం తీర్మానించింది. 'జగన్ ప్రభుత్వంలో తరువాయి 2లో

# పాక్ దుస్సాహసం.. తిప్పికొట్టిన భారత్

(మొదటిపేజీ తరువాయి)

కనీసం 100 మంది ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగట్టింది. రెచ్చగొట్టే ధోరణిని మళ్లీ ప్రదర్శించింది. గురువారం రాత్రి క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను మన దేశంపైకి ప్రయోగించింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లపైకి వాటిని వదిలింది. జమ్మూ విమానాశ్రయంతోపాటు సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. 35 నిమిషాలపాటు సాగిన ఈ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. పాక్ పైలట్‌ను భారత సైన్యం బందీగా పట్టుకుంది. పాక్ దుస్సాహసంపై జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సమీక్షించారు. అనంతరం ఆయన పూర్తి వివరాలను ప్రధాని మోదీకి తెలియజేశారు. పాక్ దాడి తర్వాత ఫైసలాబాద్, సర్గోదాల్లోని ఆ దేశ రక్షణ వ్యవస్థలను భారత్ ధ్వంసం చేసింది. వాస్తవానికి బుధవారం రాత్రి నుంచీ దాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేయడానికి 15 లక్ష్యాలను ఎంచుకుంది. దీన్ని ముందుగానే పసిగట్టిన భారత్ ఇంటిగ్రేటెడ్ కౌంటర్ మానవ రహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థ (గ్రిడ్ అండ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు)తో విజయవంతంగా అడ్డుకుంది. పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోని గగనతల రక్షణకు సంబంధించిన రాడార్లను, వ్యవస్థలను భారత్ గురువారం ఉదయం ధ్వంసం చేసింది. పాక్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో గురువారం సైరన్ల మోత మోగింది. అదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో సమావేశం జరుగుతుండటం గమనార్హం. గురువారం రాత్రి పాక్ మళ్లీ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

* జమ్మూ, ఉధంపుర్, అఖ్నూర్, పూంఛ్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, పోఖ్రాన్, పంజాబ్‌లోని పఠాన్‌కోట్, జలంధర్ లక్ష్యంగా పాక్ ఈ డ్రోన్లను ప్రయోగించింది.
* సత్వారా, సాంబా, ఆర్‌ఎస్ పురాల్లో క్షిపణి దాడులకు పాక్ ప్రయత్నించింది.
* జమ్మూ విమానాశ్రయం సహా పలు కీలక ప్రాంతాలవైపు డ్రోన్లు వచ్చాయి. దీంతో ప్రజలంతా వెంటనే ఇళ్లలోకి వెళ్లిపోయారు. దుకాణాలను మూసివేశారు. గగనతల రక్షణ వ్యవస్థ ఈ డ్రోన్లను విజయవంతంగా అడ్డుకుని కూల్చేసింది. జమ్మూ సిటీలో విద్యుత్తు సరఫరాను అధికారులు నిలిపేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలు మూగబోయాయి. జమ్మూలో పలు సైనిక కేంద్రాలున్నాయి. విమానాశ్రయంవద్ద భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు.
* జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో 2 పాక్ డ్రోన్లను భారత్ ధ్వంసం చేసింది.
* ఉరీలో పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడింది.
* జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులు చేయాలని టెర్రరిస్టులకు పాక్ ఐఎస్ఐ సూచించింది. దీంతో అనంత్‌నాగ్‌లోని ఖుంద్రూలో ఉన్న ఆయుధ డిపోవద్ద పేలుళ్లకు వారు పాల్పడినట్లు సమాచారం.
* ఉద్రిక్తతల దృష్ట్యా అఖ్నూర్, కిశ్త్‌వాడ్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరాను నిలిపేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది.
* హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్‌ను భద్రతా కారణాలరీత్యా అర్ధంతరంగా రద్దు చేశారు.
* పలు రాష్ట్రాల్లో అధికారులకు సెలవులను ప్రభుత్వాలు రద్దు చేశాయి. విద్యా సంస్థలకు సెలవులిచ్చాయి.
* ఢిల్లీలో ప్రజలు ప్రముఖ ప్రదేశాల్లో తిరగడాన్ని నిషేధించారు.
* 'జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపుర్‌లను పాక్ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యంగా చేసుకున్నాయి. వెంటనే వాటిని నిర్వీర్యం చేశాం. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు' అని రక్షణశాఖ అధికార ప్రతినిధి గురువారం రాత్రి తెలిపారు.
* అన్ని పారామిలిటరీ బలగాల డీజీలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా మాట్లాడారు. పరిస్థితిని సమీక్షించారు.

### * భారత సైనిక కేంద్రాలను పేల్చేశాం: పాక్

సరిహద్దుల్లోని భారత సైనిక కేంద్రాలను పేల్చేశామని పాకిస్థాన్ సమాచారశాఖ మంత్రి అత్తావుల్లా తరార్ స్కైన్యూస్‌తోపాటు సీఎన్‌ఎన్‌కు తెలిపారు. 40 నుంచి 50 మంది భారత సైనికులు చనిపోయారని వివరించారు. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. అన్ని డ్రోన్లను అడ్డుకున్నామని స్పష్టంచేసింది.

## మా జవాన్లు తలుచుకుంటే పాక్ ఉండదు

హైదరాబాద్; ఖైరతాబాద్ : ''మా దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకు వచ్చిన ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్థాన్ పాలకులారా... గుర్తుపెట్టుకోండి... మా వీర జవాన్లు తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ దేశం ఉండదు.. దొడ్డిదారిన దేశంలో ప్రవేశించి మా తల్లులు, ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేశారు.. భారతీయులపై దాడులు చేస్తామంటూ ఉగ్రవాదులు విర్రవీగారు... వారికి మద్దతు ఇచ్చిన మీకు, ముష్కరులకు ఆపరేషన్ సిందూర్ ద్వారా బుద్ధిచెప్పాం.. ఈ మహత్ కార్యక్రమం వెనుక 140 కోట్ల భారతీయులున్నారు. ఉగ్రవాదుల పీచమణిచే వరకూ ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం చేపట్టిన సంఘీభావ ర్యాలీలో త్రివర్ణ పతాకం చేతబూని ఆయన పాల్గొన్నారు. ముందుగా పోలీసులు, వేలమంది ప్రజలు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ కేడెట్లు తదితరులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయానికి చేరుకున్నారు. సాయంత్రం 6.45గంటలకు సీఎం రేవంత్ త్రివర్ణపతాకం పట్టుకుని బయటకు రాగా ఆయనను అనుసరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు... ఇలా అంతా సచివాలయం నుంచి నెక్లెస్‌రోడ్ రోటరీ వద్దకు చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సచివాలయం నుంచి నెక్లెస్ రోటరీ వరకూ ర్యాలీ కొనసాగడంతో హుస్సేన్‌సాగర్ భావోద్వేగ సాగరంగా మారిపోయింది. ఇరవై నిమిషాలపాటు ర్యాలీలో నడిచిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. నిమిషంపాటు మౌనం పాటించారు. అక్కడున్న వారందరి హృదయాలు భారమయ్యాయి.

### దేశ భద్రత విషయంలో ఎక్కడా రాజీపడబోం

నివాళి అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ పాకిస్థాన్ దుష్టపన్నాగాలకు దీటైనరీతిలో భారత సైన్యం బుద్ధి చెబుతోందని అన్నారు. భారత ప్రజలంతా శాంతికాముకులని.. అది చేతగానితనం అనుకుంటే.. ఎవరైనా సరే వారి అంతుచూస్తామని, ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలుస్తారని వివరించారు. దేశ భద్రత విషయంలో ఎక్కడా రాజీపడబోమని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలు, పార్టీలు, జెండాలు, ఎజెండాలకు అతీతంగా దేశ ప్రజలంతా ఏకమవుతామని అన్నారు.

### మా సహనాన్ని పరీక్షిస్తే...

''బ్రిటిష్ పాలకుల చేతుల్లో ఎన్నో చిత్రహింసలు ఎదుర్కొని శాంతియుత నిరసనల ద్వారా మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. అదేసమయంలో పాకిస్థాన్‌కు కూడా స్వేచ్ఛావాయువులు పీల్చుకునే అవకాశం కల్పించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మనం పొరుగుదేశాలతో శాంతియుతంగా వ్యవహరిస్తుంటే.. పాకిస్థాన్ పాలకులు మనల్ని రెచ్చగొట్టేలా సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. మా సహనాన్ని పరీక్షిస్తే..ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా మీకు సరైన సమాధానం చెప్పాం. మీరు మీ దుష్టపన్నాగాలు ఆపేంత వరకూ కొనసాగిస్తాం.. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీలు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించారు'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఆమె విజయ పరంపరతోనే ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం కల్పించాలన్న మహిళా సైనికాధికారుల న్యాయపోరాటం సందర్భంగా.. కర్నల్ సోఫియా విజయపరంపర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఆమె సేవలను సోదాహరణగా చూపుతూ మహిళలూ ఆర్మీలో శాశ్వత కమిషన్‌కు అర్హులేనంటూ 2020 ఫిబ్రవరి 17న వెలువరించిన తీర్పులో విస్పష్టం చేసింది. అప్పటి వరకూ ఆర్మీలో మహిళా అధికారుల సేవలను షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్‌ఎస్‌సీ)కే పరిమితం చేస్తున్న పరిస్థితి. మహిళల శారీరక స్వభావాన్ని, సామాజిక జీవన వాతావరణాన్ని సాకుగా చూపుతూ వారికి శాశ్వత కమిషన్‌ను నిరాకరిస్తున్నారు. ఈ వాదనలను సమర్థించలేమంటూ సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 2016లో పుణెలో 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18' పేరిట నిర్వహించిన మల్టీనేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్‌లో భారత సైనిక దళానికి అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ (ఆర్మీ సిగ్నల్ కోర్) సోఫియా ఖురేషీ నాయకత్వం వహించారు. ఆ బాధ్యతను చేపట్టిన తొలి భారతీయ మహిళగా నిలిచారు. ఐక్యరాజ్యసమితి పీస్‌మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వహించారు. సోఫియా సాధించిన ఇతర విజయాలనూ ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు మహిళలకూ శాశ్వత కమిషన్ అర్హతను కల్పించింది.

## నైపుణ్య శిక్షణ.. ఉద్యోగావకాశాలు

హైదరాబాద్: ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు జేఎన్‌టీయూ హైదరాబాద్.. టీసీఎస్ అయాన్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. 'ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రామ్' కింద తొలిదశలో మంథని జేఎన్‌టీయూలో పైలట్ ప్రాజెక్టుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. 100 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని.. టీసీఎస్ అయాన్ 20 వారాల శిక్షణ ఇస్తుంది. అనంతరం ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న 3 వేలకు పైగా కంపెనీలు.. శిక్షణ పొందినవారిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకొని ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. విద్యా సంస్థలకు.. పరిశ్రమలకు మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఈ ఒప్పందం దోహదపడుతుందని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో శ్రీధర్‌బాబు సమక్షంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి.కిషన్‌కుమార్‌రెడ్డి.. టీసీఎస్ అయాన్ బిజినెస్ హెడ్(స్కిల్ ఎడ్యుకేషన్) స్మృతి ముల్యే ఎంఓయూపై సంతకం చేశారు. టీసీఎస్ అయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామి టెలికాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

### మైలురాయిగా నిలుస్తుంది..

గ్రామీణ యువతకు ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించడంలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని మంత్రి చెప్పారు. ''భారతీయ యువతలో ఉద్యోగ నైపుణ్యాలు.. 2023లో 44.3 శాతం నుంచి 2024లో 42.6 శాతానికి తగ్గడం ఆందోళన కలిగించే అంశం. సగం మంది గ్రాడ్యుయేట్లు కూడా ఇప్పుడు ఉద్యోగ మార్కెట్‌లో డిమాండ్లకు తగ్గట్టుగా సిద్ధంగా లేరు. ఇది విద్యార్థులు, విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వం పనితీరును ప్రభావితం చేస్తుంది. రాష్ట్రంలో ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. టీసీఎస్ అయాన్‌తో కలిసి మంథని జేఎన్‌టీయూలో విద్యార్థులకు అవసరమైన సాంకేతిక శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలకు పోటీపడేలా సిద్ధం చేస్తున్నాం. ఈ సంస్థకు అనుబంధంగా ఉన్న 3 వేలకు పైగా కంపెనీల్లో వారికి ఉద్యోగావకాశాలూ లభిస్తాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం'' అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సలహాదారు సాయికృష్ణ, టీసీఎస్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఏకైక రాజధాని అమరావతే

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రానికి ఏది రాజధానో తెలియక అందరూ ఇబ్బందులు పడ్డారు. భవిష్యత్తులో రాజధానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ఈ చట్ట సవరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది' అని సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మంత్రిమండలి నిర్ణయాలను తమ శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లాతో కలిసి ఆయన విలేకర్లకు వెల్లడించారు. సీఆర్‌డీఏ చట్టంలో అమరావతి రాజధాని ప్రాంతంగా ఏయే ప్రాంతాలను పేర్కొన్నారో అవన్నీ అమరావతి రాజధానిగా ఉంటాయని చెప్పారు.

### మంత్రిమండలి నిర్ణయాలివీ..

అమృత్ 2.0 పథకంలో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో జల కార్యాచరణ చేపట్టేందుకు కేంద్రం 36.5% నిధులు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం వాటికి రాష్ట్ర వాటా నిధులు జత చేయకపోవడంతో కార్యక్రమం మూలనపడింది. ఈ పథకాన్ని వినియోగించుకునేందుకు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా రూ.6,777 కోట్లు ఖర్చు చేస్తారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.2,947.67 కోట్లు ఇస్తుంది. మిగిలింది యాన్యుటీ పద్ధతిలో చేయాలని మంత్రిమండలి తీర్మానించింది. ఈ విధానంలో తీసుకున్న నిధులు 10.15% వడ్డీతో 40 వాయిదాల్లో ప్రాజెక్టు పూర్తయిన రెండేళ్ల తర్వాత తిరిగి చెల్లిస్తారు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1,350 కోట్ల లబ్ధి కలుగుతుంది.

రాష్ట్రంలో గుత్తేదారుల రిజిస్ట్రేషన్‌కు గత ఐదేళ్ల అనుభవం, టర్నోవర్ ఆధారంగా అర్హత నిర్ణయిస్తున్నారు. గత ఐదేళ్లలో రెండున్నరేళ్లు కరోనా వల్ల ఎలాంటి పనులు లేవు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం సరిగా బిల్లులు చెల్లించలేదు. దీంతో గత ఐదేళ్ల లెక్కలు పరిగణనలోకి తీసుకుంటే సరైన మదింపు ఉండదని 10 ఏళ్ల కాలపరిమితిని తీసుకోవాలని మంత్రిమండలి తీర్మానం.

* జలహారతి కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి, వైస్‌ఛైర్మన్‌గా జలవనరుల మంత్రి ఉంటారంటూ గతంలో ఇచ్చిన ఉత్తర్వుల సవరణ. ఇకపై జలవనరులశాఖ ఉన్నతాధికారులే ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఉంటారు.
* 2025..26 ఆర్థిక సంవత్సరంలో భారీ, మధ్య తరహా, చిన్న నీటి వనరులకు రూ.345.39 కోట్లతో నిర్వహణ పనులు చేసేందుకు పాలనామోదం. .
* రాష్ట్రపతి ఆమోదం కోసం 2019లో పంపిన పారిశ్రామిక వివాదాల సవరణ బిల్లు ఉపసంహరణకు నిర్ణయం.

### భూముల కేటాయింపులు

వైఎస్సార్ జిల్లా కొండాపూర్ మండలం కె.బొమ్మేపల్లిలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా వెయ్యి మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు స్థాపించేందుకు ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ (నెర్డ్‌కాప్)కి 191.64 ఎకరాలకు కౌలు చెల్లింపునకు నిర్ణయం. ఎకరానికి ఏడాదికి రూ.31 వేల కౌలు.. రెండేళ్లకోసారి 5% పెంపు. ప్రాజెక్టు నిర్మాణ, నిర్వహణ కాలం మొత్తం 46 సంవత్సరాలకు వర్తింపు.

## పాక్ దాడులకు దీటుగా జవాబిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

కరడుగట్టిన ముష్కరులు, వారి అనుచరులను అంతమొందించామని వెల్లడించారు. అత్యంత కచ్చితత్వంతో భారత సైన్యం పనిచేసిందని కొనియాడారు. దీనికోసం ఉద్దేశించిన 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోందని చెప్పారు. ఈ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం పార్లమెంటు గ్రంథాలయ భవనంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. దాడులు జరిపిన తీరును తొలుత ఆయన వివరించారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు లేవనెత్తిన అంశాలకు సమాధానమిచ్చారు.

### అమాయకులకు నష్టం కలగనివ్వలేదు

''దాడుల్లో అమాయకులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకున్నాం. సైనికులు చూపిన ధైర్యసాహసాలు మనకు గర్వకారణం. నాణ్యమైన ఆయుధాలు మనవద్ద ఉన్నాయి. ఆయుధ తయారీలో చాలావరకు స్వయంసమృద్ధి సాధించి ప్రపంచ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నాం. ఆయుధ తయారీలో బ్రాండ్ భారత్ తనదైన గుర్తింపు పొందింది'' అని రాజ్‌నాథ్ తెలిపారు. రూ.24,000 కోట్ల మేర ఉన్న ఆయుధాల ఎగుమతి విలువను రూ.50,000 కోట్లకు తీసుకెళ్లాలని, భారత ఆయుధ సంపత్తి గొప్పదనాన్ని త్వరలోనే ప్రపంచం గుర్తిస్తుందని చెప్పారు. పోరు ఇంకా కొనసాగుతున్నందువల్ల దేశ ప్రయోజనాల దృష్ట్యా కొన్ని రహస్య వివరాలను ఈ దశలో చెప్పలేమన్నారు. ఈ సమావేశంలో పార్టీలకతీతంగా నేతలంతా ప్రభుత్వానికి మద్దతు ప్రకటించి పూర్తి సంఘీభావం చాటారు. సైనికదళాల సేవలపై ప్రశంసలు కురిపించారు. ఉగ్రదాడి తర్వాత ఇది రెండో అఖిలపక్ష భేటీ. కేంద్రం తరఫున రాజ్‌నాథ్‌తోపాటు మంత్రులు అమిత్ షా, ఎస్.జైశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టి.ఆర్.బాలు తదితరులు హాజరయ్యారు. ప్రధాని మోదీ సందేశాన్ని రాజ్‌నాథ్ వినిపించారు.

సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ కొనసాగుతున్న దృష్ట్యా సాంకేతిక అంశాలను రక్షణమంత్రి వెల్లడించలేకపోయారని చెప్పారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయని కొనియాడారు. ఈ అంశంలో రాజకీయాలకు తావు లేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉన్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. కొన్నింటిపై చర్చ పెట్టకూడదని, దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌పై మంచి సందేశాన్ని పంపడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని రాహుల్ సూచించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. ప్రధాని ఈ సమావేశానికి హాజరుకాకపోవడంపై మాత్రం అసంతృప్తి వ్యక్తంచేశారు. సంక్షోభ సమయంలో అందరూ ప్రభుత్వానికి అండగా ఉన్నామన్నారు. లష్కరే తయ్యిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'పై అంతర్జాతీయస్థాయిలో ప్రచారంచేసి, ఉగ్రసంస్థగా భద్రతామండలి ద్వారా ముద్ర వేయించాలని చెప్పినట్లు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్‌తోపాటు ఎంఐఎం, తృణమూల్, డీఎంకే, బిజద, ఎన్సీపీఎస్‌పీ, సీపీఎం, శివసేన యూబీటీ, ఎల్జేపీ (ఆర్‌వీ), జేడీయూ తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

### గట్టిగానే బదులిస్తాం: జైశంకర్

పాకిస్థాన్‌తో సంబంధాల్లో పరిస్థితిని మరింత దిగజార్చే ఉద్దేశం భారత్‌కు లేదని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ స్పష్టంచేశారు. తమ గడ్డపై సైనిక దాడులు జరిగితే స్పందన గట్టిగా ఉంటుందని చెప్పారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ ఇరాన్ మంత్రి దిల్లీకి వచ్చారు. 'మాపై సైనిక దాడులు జరిగితే దానికి చాలా గట్టి స్పందన ఉంటుందనడంలో సందేహం లేదు. పాక్‌కు పొరుగుదేశంగా, సన్నిహిత భాగస్వామిగా పరిస్థితిని ఇరాన్ బాగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అనాగరిక దాడి కారణంగానే మేం సరిహద్దు ఆవలి ఉగ్ర శిబిరాలపై దాడులు చేయాల్సి వచ్చింది. నిర్దిష్ట లక్ష్యంతో ఆచితూచి దీనిని పూర్తిచేశాం' అని వివరించారు. 20వ భారత్‌ఇరాన్ సంయుక్త కమిషన్ సమావేశానికి వారిద్దరూ అధ్యక్షత వహించారు. ఇరాన్ మంత్రి వచ్చిన కాసేపటికే సౌదీ విదేశాంగ శాఖ ఉప మంత్రి అబ్దెల్ అల్ జుబైర్ ఆకస్మికంగా దిల్లీకి చేరుకున్నారు. తమ దేశం తరఫున తెచ్చిన సందేశాన్ని జైశంకర్‌కు చేరవేశారు. ఉగ్రపోరుపై భారత్ దృక్కోణాలను సౌదీకి తెలిపినట్లు జైశంకర్ వెల్లడించారు. ఐరోపా సమాఖ్య విదేశీ వ్యవహారాలుభద్రత వ్యవహారాల ఉన్నతస్థాయి ప్రతినిధి కల్లాస్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతోనూ జైశంకర్ మాట్లాడారు.

### దేశ వ్యతిరేక ప్రచారాన్ని ఉపేక్షించొద్దు..

సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ 'సిందూర్' పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేపట్టిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ 'సిందూర్' గురించి, దేశ భద్రత గురించి దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది.

## అందాల పోటీకి ముస్తాబైన భాగ్యనగరి

(మొదటిపేజీ తరువాయి)

సంప్రదాయాలను చాటిచెప్పేలా కోస్గి, వరంగల్ ప్రాంతాలకు చెందిన 250 మంది కళాకారిణులతో పేరిణి నృత్య తొలి ప్రదర్శన ఉంటుంది. దీంతోపాటు గుస్సాడీ, ఒగ్గుడోలు, కోలాటం వంటి జానపద కళారీతులనూ ప్రదర్శించనున్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం వరకు 109 దేశాల నుంచి మిస్‌వరల్డ్ పోటీదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరితోపాటు మిస్‌వరల్డ్ నిర్వాహక బృందం, సిబ్బంది కూడా వచ్చారు.

### జయజయహే తెలంగాణతో షురూ

ప్రారంభ వేడుకల్లో మొదట రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ'ను ఆలపిస్తారు. అనంతరం మిస్‌వరల్డ్ పోటీలను ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తారు. పోటీదారులను తెలంగాణ కళాకారులు గచ్చిబౌలి స్టేడియంలోకి తీసుకొస్తారు. ఖండాలవారీగా ఒక్కో దేశం వారిని పరిచయం చేస్తారు. మనదేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తా చివరలో వస్తారు. ఈ మేరకు గురువారం రిహార్సల్స్ ప్రారంభమయ్యాయి. శుక్రవారం కూడా కొనసాగనున్నాయి. ప్రారంభ వేడుక తర్వాత వివిధ దేశాల అందాల భామలంతా రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాలకు వెళతారు. ఈ నేపథ్యంలో... శంషాబాద్ విమానాశ్రయం సహా హైదరాబాద్ నగరాన్ని, నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, వరంగల్‌లోని వెయ్యి స్తంభాల ఆలయాన్ని, రామప్పగుడిని, చేనేత కేంద్రం చౌటుప్పల్‌ను ముస్తాబు చేస్తున్నారు. దిల్లీ, ముంబయి, చెన్నై తదితర ఎయిర్‌పోర్టుల్లోనూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో మనదేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతోపాటు అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజువెలా) వంటి వారు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. పోటీదారుల్లో విద్యార్థులు, వైద్యులు, న్యాయవాదులు, సామాజికవేత్తలు, కళాకారిణులు, ఉద్యమకారిణులు ఉండటం గమనార్హం.

### పోటీలపై యుద్ధం నీడలు

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి.

# పంట మార్పిడితో.. అధిక లాభాలు

- **చిన్న కొండూరులో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం**
- **ఉబ్బు వెంకటయ్య**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పంటల మార్పిడితో భూసారం కాపాడడంతోపాటు అధిక లాభాలు అర్జించవచ్చని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊపు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుజాత, డాక్టర్ వాణిశ్రీలు హాజరయ్యారు. రైతులతో మాట్లాడారు. వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు, తక్కువ యూరియాతో సాగు ఖర్చు తగ్గించడంపై అవగాహన కల్పించారు. అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను తీసుకోవాలని సూచించారు. మేలైన విత్తనాల గురించి అవగాహన కల్పించారు. చౌటు ప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ సీజనకు ముందే రైతులకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామమన్నారు. శాస్త్రవేత్తలే రైతుల వద్దకు వచ్చి, ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. గతంలో తంగేడు, జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారని, ప్రస్తుత పరిస్థితులుకు అనుగుణంగా జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలని సూచించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సబ్సిడీని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. కలుపు మందులకు బదులుగా కలుపు తీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, వారి నుంచి రైతులు సలహాలను సూచనలను పొందాలన్నారు. హార్టికల్చర్ అధికారి కవిత ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవరెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. చిలువేరు మేఘన 600మార్కులకు గాను 543, కొయ్యడ పూజ 523, మారగోని పూజ 503, బొల్లమోని పూజిత 501, ఎండి హుమేర 501లు సాధించారు. అదేవిధంగా 450నుంచి 500మార్కుల వరకు 26మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి భార్గవి, సీనియర్ ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వర్ రావులు గురువారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె నర్సింహ్మా, కె సరళ, పి మంగ, కె మహేశ్వరి, ఎ లింగయ్య, డి ప్రతిమ, డి యాదయ్య, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

- **మండల అధ్యక్షునిగా జువ్వి నరసింహ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం షాదీఖానాలో మాల మహానాడు మండల ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షునిగా మండలంలోని ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగం నరసింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడి యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనమల్ల యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మందారి మార్కుతో పాటు మరో 10మంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో మాలలను చైతన్యం చేసి, మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సమస్యల విషయంలో మేం గిరిగీసుకోలేదు

**: హైడ్రా కమిషనర్ రంగనాథ్**

హైదరాబాద్: ముంపు బాధితుల సమస్యలను హైడ్రా వెంటనే పరిష్కరిస్తోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రజలు ఏ విభాగాన్ని సంప్రదించాలో తెలియని సమస్యల్ని హైడ్రా పరిష్కరిస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైడ్రా కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బుద్ధ భవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌తో పాటు హైడ్రాకు సమకూర్చిన వాహనాలు, యంత్రాలను సైతం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ.. ''ఫలానా సమస్య మా పరిధిలోకి రాదు అని మేం గిరిగీసుకోలేదు.

## ప్రజల కోసం అహర్నిషలు పని చేసే గొప్ప వ్యక్తి మంత్రి పొన్నం

- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**
- **ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రజల కోసం అహర్నిషలు పని చేసే గొప్ప వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐలో విద్యార్థి దశ నుంచి చురుకుగా పని చేశారని, అలా అంచెలంచెలుగా ఎదిగిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ టికెట్‌ను ఇవ్వగా ఎంపీగా గెలిచారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ విశేషంగా పోరాడారని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం విషయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తిరుపతి, రాజేశం, పెద్దగారి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు వనిత, సీనియర్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మెర్లిన్ ప్రీమియర్ లీగ్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ – సీజన్ 1





ప్రజాస్ఫూర్తి , శేరిలింగంపల్లి : మెర్లిన్ గాలాక్సియా గేటెడ్ కమ్యూనిటీ రెసిడెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 1 అద్భుత విజయంతో ముగిసింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 6 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో మెర్లిన్ సన్ రైజర్స్ జట్టు, మెర్లిన్ మాస్టర్స్ జట్టు పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. మూడవ స్థానాన్ని మెర్లిన్ మావెరిక్స్ జట్టు సొంతం చేసుకుంది. అత్యంత విలువైన ఆటగాడు అవార్డును మెర్లిన్ మాస్టర్స్ జట్టు ప్లేయర్ సుభాష్ రెడ్డి గెలుచుకున్నారు. బహుమతుల ప్రధాన కార్యక్రమానికి మెర్లిన్ బిల్డర్స్ అధినేత నారాయణ రెడ్డి వారి సతీమణి ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలు అందజేశారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ రమేష్ మాట్లాడుతూ ఇలాంటి ఆహ్లాదకరమైన కమ్యూనిటీలో ఈవెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా అనేక కమ్యూనిటీ బాండింగ్ ఈవెంట్స్ జరగాలని ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈ విజయవంతమైన ఈవెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్లేయర్స్, వాలంటీర్లు, ప్రేక్షకులు హృదయపూర్వక కృతజ్ఞతలు. మహిళల క్రికెట్‌లో కూడా అదే ఉత్సాహం మహిళా క్రికెట్ టీమ్స్ సైతం ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు మ్యాచ్‌లో మెర్లిన్ దివాస్ జట్టు మెర్లిన్ రూబీ రెబెల్స్ జట్టుపై 22 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీ గెలుచుకుంది.

## బ్రిడ్జి మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

* **ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : బ్రిడ్జి మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఉషముళ్ళపూడి రోడ్డు ప్రధాన రహదారిలో తులసివనం వద్ద ఉన్న కాల్వర్ట్ వంతెనపై గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమస్యను స్వయంగా పరిశీలించి, వెంటనే ప్యాచ్ వర్క్ చేసి గుంతలను పూడ్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యం

* **కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ లో మంచినీటి పైప్లైన్ ద్వారా కాలనీలో నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరుకి ఇబ్బంది లేకుండా నల్లా నీటి విడుదలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఒకప్పుడు ఇందిరానగర్ ప్రాంతం సరైన మంచి నీరు, డ్రైనేజ్, విద్యుత్ వ్యవస్థ లేక ఎంతో అల్లాడుతుండేవారమని, కానీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో కాలనీ రూపురేఖలు మారిపోయాయని ఈ విధంగా అన్ని సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గిరి , నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సిందూర్ ఆపరేషన్ కు సంఘీభావంగా టిఆర్ఎస్ ప్రదర్శన

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : పాక్ ఉగ్రవాదులపై భారత సైన్యం సింధూర్ ఆపరేషన్ కు మద్దతు తెలుపుతూ గురువారం రాజపేట పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. జాతీయ జెండా చేత పట్టుకొని నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. "పాకిస్తాన్ డౌన్, " భారత్ మాతాకీ జై" అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీగోపగాని బాలమని యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బేగంపేటకు చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షులు భోగ హరినాథ్, సందేల వెంకటేష్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, బూరుగు నర్సిరెడ్డి, గుర్రం నరసింహులు, మొలుగు సోమలింగం, కాకల ఉప్పలయ్య, సకినాల ఉపేందర్, గంధ మల్ల సురేష్, గజ్జల రాజు, పంబ కరుణాకర్ చెరుకు కనకయ్య, ఎల్లమ రాజు, సంఘీ ఉపేందర్, పెద్దలు,, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమద్ల బాలకృష్ణ, వరుణ్ రమేష్, ఏమ్మా భాస్కర్,



మడవత్ లక్ష్మణ్ నాయక్, వాస రాసి కనకయ్య, పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై దుష్ప్రచారం చేసే వారికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది. ఆపరేషన్ సిందూర్‌పై నకిలీ వార్తలు, తప్పడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది సోషల్ మీడియాలో తప్పడు ప్రచారం చేసినా.. పోస్టులు పెట్టినా చర్యలు ఉంటాయని




స్పష్టం చేసింది. సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అలాంటి సందేశాలు షేర్ చేసిన వారి వివరాలను 8712672222 నంబర్ వాట్సప్ ద్వారా పంపించవచ్చని సూచించింది.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : డిప్యూటీ సీఎం భట్టి

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసీయూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కి ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## రాజపేటలో మాజీ డిసిసిబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



రాజాపేట , ప్రజా స్ఫూర్తి : ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ జన్మదిన వేడుకలు గురువారం రాజాపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీగోపగాని బాలమని యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బేగంపేటకు చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షులు భోగ హరినాథ్, సందేల వెంకటేష్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, బూరుగు నర్సిరెడ్డి, గుర్రం నరసింహులు, మొలుగు సోమలింగం, కాకల ఉప్పలయ్య, సకినాల ఉపేందర్, గంధ మల్ల సురేష్, గజ్జల రాజు, పంబ కరుణాకర్ చెరుకు కనకయ్య, ఎల్లమ రాజు, సంఘీ ఉపేందర్, పెద్దులు,, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమడ్ల బాలకృష్ణ, వరుణ్ రమేష్, ఏమ్మా భాస్కర్, మడవత్ లక్ష్మణ్ నాయక్, వాన రాసి కనకయ్య, పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గ ఆపద్బాంధవుడు, బాహుబలి గా పాల్గొన్నవారు ప్రశంసించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు మిఠాయి పంపిణీ చేశారు.

## విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*** ఎంఈఓ చందా రమేష్**



రాజాపేట, (ప్రజా స్ఫూర్తి ) : ఈ నెల 15 వ తేదీ నుండి 15 రోజుల పాటు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజాపేట రఘునాథపురం చల్లూరు ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రవేశం కొరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన వచ్చునని ఆయన చెప్పారు.




## భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయి

*** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అవకాశం ఉన్న ప్రతి బ్యాంక్ బ్రాంచ్ లోనూ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. ఎస్.బి.ఐ. రుద్రాంపూర్ బ్రాంచ్ లో ఇంకుడు గుంత తవ్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణకు ఈ ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నీటి వనరుల సంరక్షణ భావితరాలకు శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్. మేనేజర్ రాములు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## దేశ సమైక్యతకు, సైనికుల ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదు : ఎంపీ

సిద్దిపేట ప్రతినిధి : దేశ సమైక్యతకు, సైనికుల ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కలిసి విలేకరులతో మాట్లాడారు. పాకిస్తాన్ దేశంపై దాడికి ప్రయత్నిస్తే సైన్యం ధీటుగా బదులిచ్చారని అన్నారు. దేశ గగనతలంలోకి ప్రవేశించడం గగనమనే విధంగా సైనికులు ప్రహార కాస్తూ దాడులను తిప్పికొడుతున్నారని తెలిపారు. ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరిట సైన్యం విరోచిత పోరాటానికి భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన, వార్తలు ప్రచురించిన, సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన సహించేది లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ భారతమాత నుదుట సింధూరమేనని భారత మహిళల నుదిటి సిందూరమేనని తెలిపారు. దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే దేశ పొలిమేర వరకు తరిమికొడుతామన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులకు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. యుద్ధ సమయంలో సైన్యాన్ని తక్కువ చేసి చూపించడం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బాసంగారి వెంకట్, కాసునగొట్టు సంతోష్. కొత్తపల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : డిప్యూటీ సీఎం భట్టి

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసీయూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు.

## దేశ సమైక్యతకు, సైనికుల ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదు : ఎంపీ



సిద్దిపేట ప్రతినిధి : దేశ సమైక్యతకు, సైనికుల ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కలిసి విలేకరులతో మాట్లాడారు. పాకిస్తాన్ దేశంపై దాడికి ప్రయత్నిస్తే సైన్యం ధీటుగా బదులిచ్చారని అన్నారు. దేశ గగనతలంలోకి ప్రవేశించడం గగనమనే విధంగా సైనికులు ప్రహార కాస్తూ దాడులను తిప్పికొడుతున్నారని తెలిపారు. ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరిట సైన్యం విరోచిత పోరాటానికి భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన, వార్తలు ప్రచురించిన, సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన సహించేది లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ భారతమాత నుదుట సింధూరమేనని భారత మహిళల నుదిటి సిందూరమేనని తెలిపారు. దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే దేశ పొలిమేర వరకు తరిమికొడుతామన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులకు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. యుద్ధ సమయంలో సైన్యాన్ని తక్కువ చేసి చూపించడం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బాసంగారి వెంకట్, కాసునగొట్టు సంతోష్. కొత్తపల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల దాడిపై తెలంగాణ డీజీపీ ప్రకటన



మావోయిస్టుల దాడిపై తెలంగాణ డీజీపీ జితేందర్ అధికారిక ప్రకటన చేశారు. గురువారం ఉదయం 6 గంటలకు వాజేడు, పేరూరులో మావోయిస్టులు ల్యాండ్ మైన్లు పేల్చారు. ల్యాండ్‌మైన్ పేలుడులో శ్రీధర్, పవన్, సందీప్ మృతి చెందారు. ఒక రిజర్వ్డ్ ఎస్ఐ రణ్‌బీర్‌కు గాయాలయ్యాయి. ప్రస్తుతం మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతోందని తెలంగాణ డీజీపీ జితేందర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన కర్రిగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ ముమ్మరంగా కొనసాగుతోంది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భారీ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇప్పటివరకు ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది.

# జమ్మూ లక్ష్యంగా పాక్ డ్రోన్ దాడులు.. తిప్పికొడుతున్న సైన్యం

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో జమ్మూలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. భారత్ మెరుపు దాడులతో బిక్కచచ్చిన పాకిస్థాన్.. తన ఉనికిని చాటుకొనేందుకు ప్రయత్నిస్తోంది. జమ్మూ లక్ష్యంగా దాడులకు తెగబడుతోంది. జమ్మూ ఎయిర్‌పోర్టు సమీపంలో పాకిస్థాన్ ఆత్మాహుతి డ్రోన్ దాడులకు పాల్పడినట్లు సమాచారం. సర్వసన్నద్ధంగా ఉన్న భారత సైన్యం పాక్ దాడుల్ని తిప్పికొడుతోంది. అఖ్నూర్, కిష్త్వార్, సాంబా సెక్టార్‌లో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగిస్తున్నారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. జమ్మూతో సహా పఠాన్‌కోట్, ఉధమ్‌పూర్‌లలో ఈ దాడులు జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు సాంబా జిల్లాలో పాక్ రేంజర్లు కాల్పులకు తెగబడుతున్నట్లు సమాచారం. పలుచోట్ల భారీగా శబ్దాలు వినిపిస్తున్నాయి. అఖ్నూర్ సెక్టార్ సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగుతున్నాయి. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీచేసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో జమ్మూ, కుప్వారా సహా పలుచోట్ల కరెంటు నిలిపివేశారు. మరోవైపు, పాక్ దాడులను భారత సైన్యం తిప్పికొడుతోంది. గగనతల రక్షణ వ్యవస్థలతో డ్రోన్ దాడులను నిర్వీర్యం చేస్తోంది. జమ్మూ యూనివర్సిటీకి సమీపంలో రెండు డ్రోన్లను ధ్వంసం చేసినట్లు సమాచారం. మొత్తంగా ఇప్పటివరకు ఎనిమిది డ్రోన్లను నిర్వీర్యం చేసినట్లు తెలిసింది.



*** జమ్మూకశ్మీర్, పంజాబ్‌లో హైఅలర్ట్..**

భారత్‌పాక్‌లో తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ జైషేమహ్మద్, లష్కరే తొయ్యిబా ఉగ్రసంస్థలు భద్రతా దళాలపై ఆత్మాహుతి దాడులకు పాల్పడవచ్చని నిఘా వర్గాలు అంచనా వేశాయి. దీంతో జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో హైఅలర్ట్ జారీ చేశారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని ఆలయాలు, నీటి ప్రాజెక్టుల్ని అప్రమత్తం చేశారు.

*** ఈ జిల్లాలో కరెంట్ బంద్**

పంజాబ్‌లోని గుర్‌దాస్‌పుర్ జిల్లాలో రాత్రిపూట విద్యుత్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. "గుర్‌దాస్‌పుర్ జిల్లా వ్యాప్తంగా రాత్రి 9గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 5గంటల వరకు పూర్తిగా కరెంటు నిలిపివేయాలి. ఆసుపత్రులు, సెంట్రల్ జైళ్లకు వీటి నుంచి మినహాయింపు ఉంది. అయినప్పటికీ నిర్దేశించిన సమయంలో జైలు, ఆసుపత్రుల కిటికీలు మాత్రం కచ్చితంగా మూసి ఉంచాలి. అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవడంలో భాగంగా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇవి అమల్లో ఉంటాయి" అని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే ఎదుర్కొనేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

## చొరబాటుకు యత్నం.. పాక్ జాతీయుడిని కాల్చివేసిన బీఎస్ఎఫ్

భారత్‌లోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని సరిహద్దు భద్రతా దళానికి చెందిన జవాన్లు కాల్చివేశారు. బుధవారం అర్ధరాత్రి పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో ఈ ఘటన జరిగింది. చీకటిలో ఉద్దేశపూర్వకంగానే ఆ వ్యక్తి దూసుకురావడాన్ని గమనించి ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తర్వాత మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు. అతని దగ్గర నుంచి పాకిస్థాన్‌లో తయారైన వ్యవసాయ రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఈ తరుణంలో సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు పెంచారు. రాజస్థాన్‌లో



1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. పంజాబ్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. ఈ పరిణామాల వేళ భారత వాయుసేన అత్యంత అప్రమత్తత పాటిస్తోంది.

# ఉద్రిక్తతలకు తెరలేపింది పాకిస్థానే

## 'ఆపరేషన్ సిందూర్'పై భారత్

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని, సైనిక స్థావరాలు కాదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలకు తొలుత పాకిస్థాన్ తెరలేపిందని పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రమూకల దాడితో ఇది మొదలైందని తెలిపింది. అంతర్జాతీయ సమాజానికి దాయాది దేశం తప్పుడు సమాచారం అందిస్తోందని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ వివరాలు వెల్లడించారు.



*** ఐరాసకు ఆధారాలు..**

"పహల్గాం దాడులకు తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకుంది. మరోవైపు.. తమదేశంలో ఉగ్రవాదులు లేరని పాక్ చెబుతోంది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తొయిబా ముసుగు సంస్థ అని ఎన్నోసార్లు చెప్పాం. ఐరాసలో పహల్గాం ఉగ్రదాడి చర్చల్లో టీఆర్ఎఫ్ పాత్రను పాక్ వ్యతిరేకించింది. అయితే, దీనిపై తగిన ఆధారాలను ఐరాసకు ఇప్పటికే అందించాం. ఆ సంస్థ గురించి వివరించాం" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

*** ఉగ్రవాదులకు అధికారికంగా అంత్యక్రియలు..**

"ఉగ్రవాదానికి పాకిస్థాన్ కేంద్రంగా ఉందనే విషయం ఇప్పటికే ఎన్నోసార్లు రుజువైంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో భారత్ తీవ్రంగా నష్టపోయింది. ముంబయి, ఉరి, పుల్వామా, పఠాన్‌కోట్ దాడులు కొన్ని ఉదాహరణలు. ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయం ఉందన్న ఆధారాలను ఎన్నోసార్లు బయటపెట్టాం. ఎన్ని ఆధారాలు చూపినా.. పాక్ పట్టించుకోలేదు. ఉగ్రవాద వ్యతిరేక దర్యాప్తులను నిలిపివేసింది. ఒసామా బిన్ లాడెన్‌ను అమరవీరుడని ఎవరు కొనియాడారో చెప్పక్కర్లేదు. ఐరాస నిషేధించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ నిలయంగా ఉంది. ఉగ్రవాదాన్ని వదులుకునేందుకు పాక్ ఇప్పటికీ సిద్ధంగా లేదు. ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయడం పాక్‌లో ఆచారం" అని విదేశాంగశాఖ కార్యదర్శి వెల్లడించారు.

*** మతం రంగు..**

"ఆపరేషన్ సిందూర్'లో సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా అబద్ధమే. పాకిస్థాన్ స్థానికంగా కొన్ని ప్రార్థనా స్థలాలను దుర్వినియోగం చేస్తూ ఉగ్రస్థావరాలుగా చేసుకున్న మాట వాస్తవమే. పైగా.. సిక్కులను లక్ష్యంగా చేసుకొని కశ్మీర్‌లోని గురుద్వారాలపై దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు. సామాన్య పౌరులపై ఆ దేశం దాడులు చేస్తోంది. ఇప్పటివరకు 16 మంది చనిపోయారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత్ చేస్తున్న ప్రయత్నాలకు పాకిస్థాన్ మతం రంగు పులుముతోంది. దాయాది దాడులను భారత్ ప్రజలు మతాలకు అతీతంగా ఖండిస్తున్నారు. సామాన్యులపై దాడులు చేస్తూ పాకిస్థాన్ ఉద్రిక్తతలను తీవ్రతరం చేస్తోంది" అని విక్రమ్ మిస్రీ తెలిపారు.

*** సింధూ జలాలపై దుష్ప్రచారం..**

"సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘిస్తోందని పాక్ దుష్ప్రచారం చేస్తోంది. 60 ఏళ్లుగా ఆ ఒప్పందాన్ని గౌరవించాం. స్నేహంలో భాగంగానే అది అమలవుతుందని ఆనాటి ఒప్పందంలో ఉంది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్నందుకే దాని అమలును నిలిపేశాం. పాకిస్థాన్ ప్రస్థానమే అబద్ధాలతో మొదలైంది. అసత్యాలు పలకడం పాక్‌కు అలవాటే. అది మాకు ఆశ్చర్యం కలిగించలేదు. నీలంజీలం ప్రాజెక్టును భారత్ లక్ష్యంగా చేసుకుందని పాక్ తప్పుడు ప్రచారం చేస్తోంది. సైనిక స్థావరాలు లక్ష్యంగా చేసుకోలేదు. కేవలం ఉగ్రస్థావరాలే భారత్ లక్ష్యమని చెప్పాం. అసత్య ప్రచారాల పర్యవసానాలకు పాకిస్థాన్‌దే బాధ్యత" అని విదేశాంగశాఖ వెల్లడించింది.

**దీటుగా బదులిస్తాం..**

"ఆపరేషన్ సిందూర్' అనేది పాకిస్థాన్ దుశ్చర్యకు సమాధానం మాత్రమే. పౌరులను కాపాడుకునే భారత హక్కును ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయి. పహల్గాం దాడిపై బదులిచ్చే హక్కు భారత్‌కు ఉందని ప్రపంచదేశాలు గుర్తిస్తున్నాయి. పహల్గాం ఘటనపై పాక్ సంయుక్త విచారణ కోరుతోంది. అలా కోరే అర్హత ఆ దేశానికి లేదు. ముంబయి దాడులు, పఠాన్‌కోట్ ఘటనల్లో నేర విచారణకు పాక్ సహకరించలేదు. ఎన్ని ఆధారాలు చూపించినా విచారణను ముందుకు సాగనివ్వలేదు. పాక్ ఎలాంటి చర్యలు తీసుకున్నా.. దీటుగానే భారత్ బదులిస్తుంది" అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.



## పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడ్డ భారత సైన్యం

భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ 9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

# మా సహనాన్ని పరీక్షించొద్దు పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. 'నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్'లో మాట్లాడుతూ దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టం చేశారు. "మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని



విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

*** సైన్యంపై ప్రశంసలు..**

భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు.

# ట్యాన్‌ని తగ్గించే కలబంద!



**సౌందర్య సంరక్షణకు మార్కెట్లో ఎన్ని ప్రత్యామ్నాయాలున్నా ఇంట్లో సహజసిద్ధంగా లభించే ఉత్పత్తులు/పదార్థాలే మంచివి. కలబంద కూడా అందులో ఒకటి. జిడ్డుగా, పొడిగా, సున్నితంగా.. ఇలా అన్ని రకాల చర్మతత్వాల వారికీ ఇది మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కలబంద చర్మానికి ఎలా ప్రయోజనకరమో తెలుసుకుందాం రండి..**



**ముఖం మెరిసేలా..**

* చిటికెడు పసుపు, ఒక చెంచా పాలు, కొంచెం రోజ్‌వాటర్, చెంచా తేనె.. వీటన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమానికి కలబంద గుజ్జును కూడా జతచేసి మరోసారి కలుపుకోవాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి ఇరవై నిమిషాలు ఉంచుకోవాలి. తర్వాత శుభ్రంగా కడిగేసుకుంటే ముఖం కాంతివంతమవుతుంది.

**జిడ్డుగా ఉందా?**

* జిడ్డు చర్మతత్వం ఉన్నవారిని మొటిమల సమస్య వేధిస్తుంది. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు



మరిగించి దాన్ని పేస్ట్‌లాగా చేసుకోవాలి. దానికి కొన్ని చుక్కల తేనె కలుపుకొని ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా వారానికోసారి చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది.

**ఆ మచ్చలు మాయం!**

* గాయాల వల్ల చర్మంపై ఏర్పడిన మచ్చలను పోగొట్టడంలోనూ కలబంద గుజ్జు ఉపయోగపడుతుంది. ఇందుకోసం కలబంద గుజ్జులో కాస్త రోజ్‌వాటర్ వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని మచ్చలపై అప్లై చేసి ఇరవై నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రంగా కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

**పొడి చర్మమైతే..**

* పొడి చర్మతత్వం ఉన్న వారి చర్మం నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇందుకు కారణం చర్మంలో ఉండే తేమ శాతం తగ్గిపోవడమే! మరి తేమ శాతాన్ని పెంచుకోవాలంటే కొద్దిగా కలబంద గుజ్జులో కాస్త ఆలివ్ ఆయిల్‌ని వేసి మెత్తటి పేస్ట్‌లాగా చేసుకోవాలి. ఈ



మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రంగా కడిగేసుకుంటే ఫలితం ఉంటుంది.

**ట్యాన్‌కు విరుగుడు!**

* చర్మంపై ఎండ పడి ట్యాన్ రావడం సర్వసాధారణం. ఈ క్రమంలో కాస్త కలబంద గుజ్జు తీసుకొని అందులో టీస్పూన్ చొప్పున నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉండే ప్రదేశంలో రాసుకోవాలి. పదినిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల కేవలం ట్యాన్ మాత్రమే కాదు.. మొటిమలు కూడా తగ్గిపోతాయి.



# రంగు మార్చే రియో!

**ఆకుపచ్చ-ఊదారంగు ఆకులతో కనువిందు చేసే ఈ మొక్క ఇంటి ముంగిటే కాదు... ఆఫీసులో పెంచుకోవడానికీ అనువైనది. తక్కువ సంరక్షణతో సులువుగా పెంచుకోగలిగే దీని గురించి తెలుసుకుందామా!**

ఎండ పెరిగినా, నీళ్లు తక్కువైనా, తీవ్రంగా చలి పెడుతున్నా కూడా ఓ పట్టాన వాడిపోని మొక్క రియో. ఒక్క మాటలో చెప్పాలంటే... తక్కువ నిర్వహణతో పెరిగే అందమైన అలంకరణ మొక్క ఇది. రియో శాస్త్రీయనామం ట్రాడెస్కాంటియా స్పాథేసియా. దీన్నే మోసెస్ ఇన్ ది క్రెడిల్, బోట్ లిల్లీ, ఆయిస్టర్ ప్లాంట్ అని కూడా పిలుస్తారు. ఆకులే దీనికి ప్రత్యేక ఆకర్షణ. ఊదారంగులో కాంతిమంతంగా మెరిసిపోతుందీ మొక్క. ఎండ తగ్గినప్పుడు పచ్చగా మారుతుంది. కొమ్మల్ని నాటితే చాలు మొక్కగా పెరిగిపోతుంది. మట్టితోపాటు నీళ్లల్లోనూ పెంచుకోవచ్చు. కుండీల్లో నాటుకుంటే బాల్కనీ, వంటగది కిటికీ, ఆరుబయట తోట... ఇలా ఎక్కడైనా దీన్ని సులువుగా పెట్టేయొచ్చు. సారవంతమైన మట్టిని వాడి, నెలకోసారి ద్రవరూప ఎరువుల్ని అందిస్తే ఆరోగ్యంగా కనిపిస్తాయి. ఇది కాలుష్య కారకాలను నియంత్రించి గాలిని శుద్ధి చేయగలదట. అంతేకాదు, చాలా ప్రాంతాల్లో ఈ మొక్కకు ఔషధ గుణాలు ఉన్నాయని నమ్ముతారు. ముఖ్యంగా చర్మ, జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా దీన్ని వాడతారు.







# నాలుగు గంటలకోసారి...

సన్నబడాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా... పోషకాహారంతో పాటు వ్యాయామం కూడా అవసరమని అందరికీ తెలుసు. కానీ, ఆ పని మొదలుపెట్టడమే కష్టం. అలాంటివారు రోజూ లెక్కపెట్టుకుని మరీ నాలుగు గంటలకోసారైనా 500 అడుగులు వేసి చూడండి. కసరత్తుల కోసం ప్రత్యేక సమయం కేటాయించుకోనవసరం లేకుండానే సులువుగా శారీరకశ్రమకు అలవాటు పడతారు. నిజానికి ఇవి చిన్న చిన్న దూరాలే కానీ శరీరాన్ని చురుగ్గా ఉంచుతాయి. షుగర్ లెవెల్స్‌ను తగ్గించడానికీ ఈ నడక ఎంతో సాయపడుతుంది. విరామంతో వాక్ చేయడం వల్ల ఇంటిపనుల ఒత్తిడి నుంచి బ్రేక్ వస్తుంది. ఇది మెదడుకి విశ్రాంతినిస్తుంది. అంతేకాదు, నడక ఎండార్ఫిన్ అనే హ్యాపీ హార్మోన్ ఉత్పత్తి చేయడంవల్ల చిన్న చిన్న చికాకులు ఉన్నా... అవీ దూరమవుతాయి. మోకాలి నొప్పులు, స్టిఫ్‌నెస్ వంటివి తగ్గుతాయి. జీర్ణ ప్రక్రియ మెరుగుపడటంతోపాటు ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. కొన్నాళ్ల తర్వాత క్రమంగా అడుగుల సంఖ్యను పెంచుకుంటూ వెళ్లాలి. ఇలారోజుకి 3-10వేల అడుగులు వేయగలిగితే ఆరోగ్యానికి ఎంతో మేలు.



# ఉద్రిక్తతలు.. నష్టాల్లో భారత స్టాక్ మార్కెట్

**అరగంట నిలిచిన పాక్ స్టాక్ మార్కెట్**

**భారత్-పాక్ ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం**

**"ఆపరేషన్ సిందూర్" అనంతరం పాక్ దాడుల యత్నం, భారత ప్రతిదాడి**

**సెన్సెక్స్ 400 పాయింట్లకు పైగా నష్టం, నిఫ్టీ 24,300 దిగువకు**



**ముంబై:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత సైన్యం చేపట్టిన చర్య అనంతరం, పాకిస్థాన్ వైపు నుంచి సరిహద్దు రాష్ట్రాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులకు ప్రయత్నాలు జరిగాయి. దీనికి ప్రతిగా భారత దళాలు పాకిస్థాన్‌లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో లాహోర్‌లోని పాకిస్థాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైందని భారత రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి తీవ్రరూపం దాల్చడంతో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఫలితంగా సెన్సెక్స్ 400 పాయింట్లకు పైగా పతనమవ్వగా, నిఫ్టీ కీలకమైన 24,300 స్థాయికి దిగువన ముగిసింది.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ, దేశీయ సూచీలు ఉదయం ఉత్సాహంగానే మొదలయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ క్రితం ముగింపు 80,746.78 పాయింట్లతో పోలిస్తే, 80,912.34 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా స్వల్ప శ్రేణిలో లాభనష్టాల మధ్య కదలాడిన సూచీ, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగాయన్న వార్తలతో చివరి గంటలో ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి లోనైంది. చివరకు సెన్సెక్స్ 411.97 పాయింట్ల నష్టంతో 80,334.81 వద్ద స్థిరపడింది.

అదేవిధంగా, నిఫ్టీ కూడా 140 పాయింట్లు కోల్పోయి 24,273.80 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.72 వద్ద కొనసాగుతోంది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.95 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.43 శాతం మేర క్షీణించాయి.

సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ షేర్లు లాభాలతో ముగిశాయి.

### పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ప్రకంపనలు

భారత సైనిక చర్యల దెబ్బకు పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ కుదేలైంది. 'ఆపరేషన్ సిందూర్' ప్రభావంతో నిన్న భారీగా నష్టపోయిన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (పీఎస్ఎక్స్), నేడు ట్రేడింగ్ సమయంలో అరగంట పాటు నిలిచిపోయింది. కరాచీ సమీపంలో భారత సైనిక దళాలు విరుచుకుపడ్డాయన్న వార్తలు వ్యాపించడంతో మదుపరులు భయాందోళనలకు గురై, అమ్మకాలకు తెగబడ్డారు. ట్రేడింగ్ నిలిపివేతకు ముందు కేఎస్ఈ 100 సూచీ ఏకంగా 6,948 పాయింట్లు (6.32 శాతం) పతనమై 103,060 వద్ద నిలిచింది. కొంత సమయం తర్వాత ట్రేడింగ్ పునఃప్రారంభమైనప్పటికీ, నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి.

# గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్‌లో మరోసారి లేఆఫ్స్..

**నెల వ్యవధిలోనే రెండోసారి..!**




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, అమెరికాలో మాంద్యం భయాలు, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి. తాజాగా గ్లోబల్ టెక్ దిగ్గజం 'గూగుల్' ఉద్యోగులకు మరోసారి లేఆఫ్‌లు ప్రకటించింది. సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కంపెనీలో పునర్వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగానే లేఆఫ్స్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇక నెల రోజుల వ్యవధిలోనే గూగుల్ తన ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. గత నెల 11వ తేదీన కూడా ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడింది. ఇక గతేడాది అంటే 2024 డిసెంబర్‌లో 10 శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఏడాది (2023) జనవరిలో 12 వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఇటీవలి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కంపెనీలు పలు కారణాలు చూపుతూ పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించాయి. లేఆఫ్స్.ఎఫ్‌వై వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2025లో సాంకేతిక రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. అంతకుముందు ఏడాది టెక్ రంగంలో 549 కంపెనీలు 1,52,472 మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. 2023లో 1,193 కంపెనీలు 2,64,220 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

# స్మార్ట్‌ఫోన్ రంగంలో సంచలనం..

**పది వేల ఎంఏహెచ్ బ్యాటరీతో రియల్‌మీ ఫోన్..!**

**న్యూఢిల్లీ:** భారతదేశంలో ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థగా ఉన్న రియల్ మీ త్వరలో 10 వేల ఎంఏహెచ్ బ్యాటరీతో స్మార్ట్ ఫోన్‌ను లాంచ్ చేయనుందని పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో చైనాలో విడుదలైన రియల్ మీ జీటీ-7 స్మార్ట్ ఫోన్ ఇండియన్ వేరియంట్ ఒక ప్రధాన హైలైట్‌గా ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా రియల్ మీ జీటీ 7 ప్రో నవంబర్ 2024లో భారతదేశంలో ప్రారంభించారు. అయితే తాజాగా 10,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 320 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో ఉండే కాన్సెప్ట్ ఫోన్ గురించి రియల్ మీ ప్రకటించింది. రియల్ మీ జీటీ -7 ఫోన్‌తో పాటు కాన్సెప్ట్ ఫోన్‌ను ఆవిష్కరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ కాన్సెప్ట్ ఫోన్ వాణిజ్య మార్కెట్లోకి వస్తుందో లేదో స్పష్టంగా తెలియకపోయినా ఇది స్మార్ట్‌ఫోన్ బ్యాటరీ టెక్నాలజీ భవిష్యత్‌ను అర్థం చేసుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.




రియల్ మీ కాన్సెప్ట్ ఫోన్‌లో ఇంత పెద్ద బ్యాటరీ ఉన్నప్పటికీ ఫోన్ ప్రోటోటైప్ 8.5 మిమీ కంటే తక్కువ మందం, 200 గ్రాముల కంటే కొంచెం ఎక్కువ బరువు ఉంటుందని రియల్‌మీ ధ్రువీకరించింది. ఈ ఫోన్ సెమీ ట్రాన్స్‌పరెంట్ బ్యాక్ కవర్‌తో వస్తుందని స్పష్టం చేసింది. రియల్ మీ జీటీ కాన్సెప్ట్ ఫోన్ డిజైన్ అత్యుత్తమ లక్షణాలలో ఒకటిగా నిలుస్తుంది. ముఖ్యంగా మినీ డైమండ్ ఆర్కిటెక్చర్ డిజైన్ వల్ల పది వేల ఎంఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్‌లో అమర్చడానికి సాధ్యపడిందని రియల్ మీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ డిజైన్ ప్రపంచంలోనే అత్యంత ఇరుకైన ఆండ్రాయిడ్ మెయిన్‌బోర్డ్‌కు దోహదం చేస్తుంది. రియల్‌మీ కొత్త కాన్సెప్ట్ ఫోన్‌లో అల్ట్రా-హై సిలికాన్-కంటెంట్ యానోడ్ బ్యాటరీ కూడా ఉంది. ఈ బ్యాటరీ 10 శాతం సిలికాన్ నిష్పత్తితో వస్తుంది.



# వెలగని ఫ్లడ్ లైట్స్..

## ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్ రద్దు..!




**ధర్మశాల:** ప్లే ఆఫ్స్ బెర్తులు ఖరారు చేసుకోవాలనుకున్న పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద షాక్. సాంకేతిక కారణాల వల్ల ధర్మశాలలో వేదికగా జరుగుతున్న మ్యాచ్ రద్దయ్యింది. పంజాబ్ ఇన్నింగ్స్ మధ్యలో ఫ్లడ్ లైట్ వెలగకపోవడంతో.. సాంకేతిక కారణాలతో మ్యాచ్‌ను ఆపేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. ఇరుజట్లకు చెరొక పాయింట్ కేటాయించనున్నారు.

వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ చివరకు ఫలితం తేలకుండానే రద్దయ్యింది. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 10.1 ఓవర్ వద్ద ఫ్లడ్ లైట్ హఠాత్తుగా ఆగిపోయింది. దాన్ని సరిచేసేందుకు సిబ్బంది ప్రయత్నించారు. కానీ, అది వెలగకపోవడంతో ఆటగాళ్ల భద్రతను దృష్టిలో



పెట్టుకొని బీసీసీఐ 21:57 గంటలకు మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది.

### దంచేసిన ప్రియాన్ష్..

టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకోగా 830 గంటలకు టొలి బంతి పడింది. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్లోనే వరుసగా రెండు ఫోర్లతో ప్రియాన్ష్ ఆర్య(70) తన ఉద్దేశాన్ని చాటాడు. అనంతరం ప్రభ్‌సిమ్రన్ సింగ్(50 నాటౌట్) స్టార్క్‌ను టార్గెట్ చేస్తూ మూడ ఫోర్లు బాది 12 పరుగులు పిండుకున్నాడు. అనంతరం .. చమీర బౌలింగ్‌లో ప్రియాన్ష్ సిక్సర్‌తో పంజాబ్ స్కోర్ 4 ఓవర్లకే 50కి చేరింది. ఆ తర్వాత అక్షర్ పటేల్ బౌలింగ్‌లోనూ సిమ్రన్ 4, ప్రియాన్స్ 6 కొట్టగా 15 రన్స్ వచ్చాయి. వీళ్లిద్దరి మెరుపులతో పంజాబ్ 6 ఓవర్లకు వికెట్ కోల్పోకుండా 69 పరుగులు చేసింది.

తొలి ఓవర్ నుంచి ఢిల్లీ బౌలర్లను ఉతికేస్తున్న ప్రియాన్ష్ 25 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన ప్రియాన్ష్ ఆ తర్వాత సింగిల్ తీసి యాభైకి చేరువయ్యాడీ చిచ్చరపిడుగు. ఆ తర్వాత సిమ్రన్ సైతం 28 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. దంచి కొడుతున్న ఈ జోడీని నటరాజన్ విడదీశాడు. 10 వ ఓవర్ తొలి బంతికి ప్రియన్ష్‌ను ఔట్ చేసిన నటరాజన్ 122 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. దాంతో, ఢిల్లీ జట్టు ఊపిరిపీల్చుకుంది. శ్రేయాస్ అయ్యర్ క్రీజులోకి వచ్చిన కాసేపటికే ఒక ఫ్లడ్ లైట్ పని చేయలేదు. కాసేపటికే మరో రెండు ఆగిపోయాడు. దాంతో, అప్రమత్తమైన అధికారులు కరెంటు పునరుద్ధరణకు ప్రయత్నించారు. కానీ లాభం లేకపోవడంతో మ్యాచ్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు.

# కామెంటేటర్లకు క్రికెట్ తెలియదు.. విమర్శించడం ఒక్కటే తెలుసు..!



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్ మధ్యలో టెస్టులకు వీడ్కోలు పలికి అందర్నీ షాక్‌కు గురి చేశాడు రోహిత్ శర్మ. ఇప్పటికే టీ20లకు గుడ్ బై చెప్పిన హిట్‌మ్యాన్ ఇకపై వన్డేల్లో మాత్రమే టీమిండియా జెర్సీ వేసుకోనున్నాడు. తన రిటైర్మెంట్ నిర్ణయంతో వార్తల్లో నిలిచిన రోహిత్.. భారత కామెంటేటర్లపై విరుచుకుపడ్డాడు. ఇప్పట్లో కామెంటేటరీ అనేది విమర్శించడానికే పరిమితం అవుతుందని భారత సారథి మండిపడ్డాడు. ఒకప్పటితో పోల్చితే ఇప్పుడు కామెంటేటర్లు, మీడియా రంగంలో చాలా మార్పులు వచ్చాయని రోహిత్ అభిప్రాయపడ్డాడు. విమల్ కుమార్ అనే యూట్యూబర్‌తో మాట్లాడిన హిట్‌మ్యాన్.. సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత మీడియా అంతా స్టార్ ఆటగాళ్ల చుట్టూనే తిరుగుతుంది. కామెంటేటర్లు అయితే.. వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఉద్దేశపూర్వకంగా విమర్శిస్తుంటారు. 'ప్రస్తుతం ఉన్న కామెంటేటర్లలో చాలామందికి క్రికెట్ తెలియదు. కానీ, వివాదాలు, విమర్శలకు తెరతీయడంలో మాత్రం ఆరితేరారు. జర్నలిజంలో కూడా విలువలు తగ్గిపోయాయి. ఇంతకుముందు క్రికెట్ చుట్టూనే కథనాలు, విశ్లేషణలు ఉండేవి. కానీ, ఇప్పుడలా కాదు. సంచలన కథనాల పేరుతో వీక్షణలు, లైక్స్ సంపాదించడం.. ఎక్కువమంది మీ స్టోరీలు చదివించేలా చేయడం మాత్రమే లక్ష్యంగా మారింది.

చాలా కొంతవరకే క్రికెట్ గురించి మాట్లాడుతున్నారు. అయితే.. వ్యూహాలను విశ్లేషించిండం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. మ్యాచ్ ఉన్నప్పుడు టీవీ చూస్తాం. అప్పుడు కామెంటేటర్లు ఏం చెబుతున్నారో ఆసక్తిగా వింటాం. ఆస్ట్రేలియాలో అయితే.. వాళ్ల కామెంటరీ అర్థవంతంగా ఉంటుంది. కానీ, మనదగ్గర అలా కాదు. మనదేశంలో క్రికెట్ గురించి లోతుగా తెలుసుకునేవాళ్లకు మసాలా ఎందుకు?' అని రోహిత్ వివరించాడు. హిట్‌మ్యాన్ ఒక్కడే కాదు గతంలో విరాట్ కోహ్లీ సైతం భారత కామెంటేటర్ల తీరును విమర్శించాడు.

### వరుసగా 2 సిరీస్‌లలో

కోహ్లీ నుంచి టెస్టు పగ్గాలు చేపట్టిన రోహిత్ జట్టును అద్భుతంగా నడిపించాడు. అతడి నేతృత్వంలో అదరగొట్టిన భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే.. ఆస్ట్రేలియా చేతిలో ఓడి రెండోసారి రన్నరప్‌గా సరిపెట్టుకుంది. అయితే.. నిరుడు స్వదేశంలో న్యూజిలాండ్ ధాటికి టీమిండియా వైట్‌వాష్‌కు గురైంది.

# ఐపీఎల్‌లో జోరుగా ఆటగాళ్ల భర్తీ

**రాజస్థాన్ స్క్వాడ్‌లో ఇద్దరు సఫారీలు**



**జైపూర్:** ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆటగాళ్ల భర్తీ ప్రక్రియ జోరందుకుంది. గాయపడిన క్రికెటర్ల స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటున్నాయి ఫ్రాంచైజీలు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఇద్దరితో ఒప్పందం కుదుర్చుకుంది. గాయం కారణంగా తదుపరి మ్యాచ్‌లకు దూరమైన నితీశ్ రానా, పేసర్ సందీప్ శర్మల స్థానాన్ని దక్షిణాఫ్రికా ఆటగాళ్లతో భర్తీ చేసింది. లెఫ్ట్ హ్యాండర్ అయిన నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా లువాన్ డ్రె ప్రిటోరియన్, స్పీడ్‌స్టర్ సందీప్ స్థానంలో నంద్రే బర్గర్‌లు రాజస్థాన్ స్క్వాడ్‌లో చేరనున్నారు.

పద్దెనిమిదో సీజన్‌లో నిలకడగా రాణించిన నితీశ్ గాయం వల్ల కోల్‌కతా పోరుకు దూరమయ్యాడు. 11 మ్యాచుల్లో 161.94 స్ట్రయిక్ రేటుతో 217 రన్స్ చేసిన అతడి అత్యధిక స్కోర్.. 81. టాపార్డర్‌లో కీలకమైన రానా స్థానంలో అతడి మాదిరిగా ధాటిగా ఆడగల ప్రిటోరియస్‌తో రాజస్థాన్ ఒప్పందం చేసుకుంది. ఎస్ఏ 20లో పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఈ యంగ్‌స్టర్ పరుగుల వరద పారించాడు. 12 మ్యాచుల్లోనే 397 రన్స్ బాదాడు. ఇప్పటివరకూ 33 టీ20లు ఆడిన ప్రిటోరియస్ 147.17 స్ట్రయిక్ రేటుతో 911 పరుగులు సాధించాడు.

ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభం కలిగిన సందీప్ శర్మ ఈసారి 10 మ్యాచులు ఆడాడు. అతడి వేలికి గాయం అయింది. దాంతో, అతడి స్థానంలో సఫారీ పేసర్ నంద్రె బర్గర్ జట్టుతో కలువనున్నాడు. నిరుడు రూ.3.5 కోట్లు పలికిన ఈ యువకెరటం రాజస్థాన్ తరఫున 6 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ అనే కాదు.. చెన్నై, సన్‌రైజర్స్, ఢిల్లీ జట్లు గాయపడిన ఆటగాళ్ల స్థానాన్ని కొత్తవాళ్లతో భర్తీ చేసిన విషయం తెలిసిందే.

18వ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచింది పరాగ్ బృందం. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడం.. వరుసగా మూడు మ్యాచుల్లోనూ విజయాన్ని ప్రత్యర్థికి అప్పగించడం రాజస్థాన్ కొంపముంచాయి. ఢిల్లీతో సూపర్ ఓవర్, కోల్‌కతాపై ఒక్క పరుగు తేడాతో ఓటమి ఆ జట్టు ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బతీశాయి. 12 మ్యాచుల్లో 8 ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించిన రాజస్థాన్ తదుపరి రెండు జట్లను ఢీకొననుంది. మే 12న చెన్నై సూపర్ కింగ్స్‌తో, మే 16న పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచుల్లో గెలుపొందాలనే కసితో ఉంది పరాగ్ సేన.

# మాతృమూర్తిగా తొలి విజయం

**సంబురాల్లో వింబుల్డన్ విజేత**

**న్యూయార్క్:** కెరియర్లో ఎన్నో సవాళ్లు.. అన్నింటినీ అధిగమిస్తూ విజేతగా నిలిచిందామె. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్లకు షాకిస్తూ రెండుసార్లు వింబుల్డన్ ట్రోఫీ(2011, 2014)ని ముద్దాడింది. అంతలోనే పెళ్లి.. గర్భం దాల్చడంతో ఆట నుంచి విరామం తీసుకుంది. పండంటి బిడ్డను ప్రసవించిన ఆమె.. నెలల వ్యవధిలోనే మళ్లీ రాకెట్ పట్టింది. తల్లిగా కోర్టులో అడుగుపెట్టిన ఈ మాజీ వరల్డ్ నంబర్ 2 విజయంతో మురిసిపోయింది. ఆమె పేరు పెట్రీ క్విటోవా. చెక్ రిపబ్లిక్‌కు చెందిన ఈ క్రీడాకారిణి ఇటాలియన్ ఓపెన్‌లో అదరగొట్టింది.

గురువారం జరిగిన తొలి రౌండ్‌లో రొమేనియాకు చెందిన ఇరినా కమేలియా బెగుపై క్విటోవా ఆధిపత్యం చెలాయించింది. వరుస సెట్లలో ధాటిగా ఆడిన ఆమె 7-5, 6-1తో విజయగర్జన చేసింది. ఓవైపు మాతృత్వాన్ని



ఆస్వాదిస్తూనే.. మరోవైపు ప్రాణమైన టెన్నిస్‌లోనూ సెకండ్ ఇన్నింగ్స్‌ను ఘనంగా మొదలుపెట్టింది క్విటోవా. రెండో రౌండ్‌లో ట్యూనీషియాకు చెందిన ఓన్స్ జబెర్‌ను ఢీ కొట్టనుంది.

### కోచ్‌తో మనువు..

వింబుల్డన్ విజేత అయిన క్విటోవా 2023 జూలైలో తన కోచ్ జిరి వానెక్‌ను పెళ్లి చేసుకుంది. 2024 జనవరి 1వ తేదీన 'మేము మొదటిసారి త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నాం' అని ప్రకటించిన ఈ బ్యూటీ.. వింబుల్డన్ టోర్నమెంట్ జరుగుతున్న జూలై నెలలో 'పీటర్' అనే అబ్బాయికి జన్మనిచ్చింది. ఆ తర్వాత కొన్ని నెలలకే మళ్లీ టెన్నిస్ మీద దృష్టి సారించిన క్విటోవా.. భర్త ప్రోత్సాహంతో ఆటలో మునపటిలా రాటుదేలింది. ఇటాలియన్ ఓపెన్ తొలి రౌండ్ విజయంతో తన ఎంట్రీని ఘనంగా చాటిందీ మాజీ ఛాంపియన్.

# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి

## జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఫ్లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా ర్యాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.



# నా మహాభారతంలో నేనే కృష్ణుడిని

## మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్




**టాకీస్:** మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.




# రఫ్ఫాడించిన రెజీనా..

**టాకీస్:** రెజీనా కాసాండ్రా ప్రధానంగా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. ఆమె 1990 డిసెంబరు 13న చెన్నైలో జన్మించింది. ఆమె తండ్రి ముస్లిం, తల్లి క్రిస్టియన్. ఈ ముద్దుగుమ్మ తన అందంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. రెజీనా 2005లో తమిళ చిత్రం కండా నాల్ ముదల్లో సహాయ పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. రెజీనా 2005లో తమిళ చిత్రం కండా నాల్ ముదల్లో సహాయ పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆమెకు 14 ఏళ్ల వయసులోనే ఈ అవకాశం దక్కింది. 2012లో శివ మనసులో శృతి చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. శివ మనసులో శృతి చిత్రం ఆమెకు %హxxహీూ% అవార్డ్ (ఉత్తమ తొలి నటి) తెచ్చిపెట్టింది. ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ, కొత్త జంట, పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందింది. తమిళంలో కేడి బిల్లా కిల్లాడి రంగా, మానగరం, విదాముయార్చి (2024) వంటి చిత్రాల్లో నటించింది. కన్నడలో సూర్యకాంతి (2010) తో ప్రారంభించింది. హిందీలో ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా (2019) మరియు జాట్ (2025) వంటి చిత్రాల్లో కనిపించింది. రెజీనా వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ బిజీగా ఉంది, అన్యా'స్ ట్యుటోరియల్ నటించింది. 2022లో శాకినీ డాకినీ ప్రమోషన్స్‌లో "మగవారు, మ్యాగీ రెండు నిమిషాల్లో అయిపోతారు" అని వ్యాఖ్యానించి వివాదంలో చిక్కుకుంది. దీనిని నెటిజన్లు డబుల్ మీనింగ్‌గా భావించారు. సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది.

# నాని 'హిట్ 3' సంచలనం

## విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్!

**టాకీస్:** టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని నటించిన తాజా చిత్రం 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న 'హిట్ 3' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను దాటి, నిర్మాతలకు లాభాల పంట పండిస్తోంది.

'హిట్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో చిత్రంపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకుంటూ, హిట్ 3 సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సఫలమైంది. నాని నటన, శైలేష్ కోలను కథనం, దర్శకత్వం సినిమా విజయానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ చిత్రం రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. దాంతో, నాని అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావడంతో ఆనందిస్తున్నారు.






# చీరకట్టులో మాయ చేస్తోన్న అజిత్ కూతురు

## అప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా.. ఇప్పుడు హీరోయిన్‌గా..

టాకీస్: చైల్డ్ ఆర్టిస్టుగా సినీ ప్రయాణం ప్రారంభించి ఇప్పుడు హీరోయిన్‌గా బిజీగా ఉంది అనిక సురేంద్రన్. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. మలయాళంకు చెందిన ఈ అమ్మాయికి తెలుగులోనూ విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. అనిక సురేంద్రన్.. తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని పేరు. చైల్డ్ ఆర్టిస్టుగా కెరీర్ స్టార్ట్ చేసి ఇప్పుడు హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తుంది. మలయాళీ అమ్మాయి అయినప్పటికీ తమిళంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. విశ్వాసం సినిమాలో అజిత్ కూతురిగా కనిపించి మెప్పించింది. ఈ సినిమాతోనే తమిళంతోపాటు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత తమిళంలో పలు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించింది. ఆ తర్వాత కొన్నాళ్లు సినిమాలకు గ్యాప్ తీసుకున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు హీరోయిన్ అయ్యింది. బుట్టబొమ్మ సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవలే ధనుష్ తెరకెక్కించిన జాబిలమ్మ నీకు అంత కోపమా సినిమాతో మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ రాగా.. అనికకు సైతం మరింత గుర్తింపు వచ్చింది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ ఫోటోస్ అప్లోడ్ చేస్తుంది అనిక. తాజాగా చీరకట్టులో మరింత అందంగా ముస్తాబైంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.



# ఇట్స్ న్యూ బిగినింగ్..

## సమంత ఆసక్తికర పోస్ట్

**టాకీస్:** ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.